తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ
తిరుపతి

తేది: 11-10-2023

ఆర్.ఓ.సి.నెం. 80/హెచ్1/2022

## మామిడి ఫలసాయము వేలము నోటీసు

తిరుపతి అర్బన్ మండలం, మంగళం గ్రామ లెక్కదాఖల సర్వేనెం.6 నందు గల విస్తీర్ణం 23 ఎకరాల నందు సంస్థచే అభివృద్ధి చేయబడిన సుమారు 16 సంవత్సరముల వయస్సు కల మామిడి, ఇతర పండ్ల మొక్కలు ఈ దిగువ తెలిపిన విధముగా ఉన్నవి.

**1.మామిడి చెట్లు**

| | | |
|---|---|---|
| అ. బేనీషా రకము | – | 562 |
| ఆ. తోతాపురి రకము | – | 52 |
| ఇ. ఖాదర్ రకము | – | 27 |
| ఈ. నీలము రకము | – | 6 |
| **మొత్తము:-** | | **647** |

**2.ఇతర పండ్ల చెట్లు**

| | | |
|---|---|---|
| అ. నేరేడు | – | 49 |
| ఆ.సపోటా | – | 10 |
| ఇ.కొబ్బరి చెట్లు | – | 33 |
| ఈ.చింత చెట్లు | – | 7 |
| **మొత్తము:-** | | **99** |

పై ఫలసాయపు చెట్లను 2023-24 సంవత్సరము నుండి 2027-28 వరకు అనగా 5 సంవత్సరములలో వచ్చు పంట దిగుబడిని బహిరంగ వేలము ద్వారా తేది 27-10-2023 న సాయంత్రం 4:00 గంటలకు తుడ కార్యాలయము నందు సంబంధిత అధీకృత అధికారుల సమక్షములో వేలము వేయుటకు ఈ సంస్థచే నిర్ణయించబడినది. కావున ఆసక్తి గల వేలము దారులు 5 సంవత్సరముల పంట దిగుబడి కొరకు వేలము పాటలో పాల్గొనుటకు తేది 27-10-2023, మధ్యాహ్నము 03:30 గంటల లోపల రూ.1,00,000/- (అక్షరాల ఒక లక్ష రూపాయలు మాత్రమే) డిపాజిట్టు రూపములో Vice-Chairman, T.U.D.A., Tirupati వారి పేరున డిమాండ్ డ్రాఫ్టు లేదా బ్యాంకర్స్ చెక్కు రూపములో సమర్పించి వేలము నందు పాల్గొన వచ్చును.

**షరతులు:-**

1. పై వేలము, ఉపాధ్యక్షుల వారి సమక్షములో గానీ లేదా వారిచే నియమించబడిన అధీకృత అధికారి ద్వారా కానీ నిర్వహింపబడును.
2. ఈ సంస్థ నిర్ణయించబడిన పంట దిగుబడిని 2023-24 సంవత్సరము నుండి 2027-28 అనగా 5 సంత్సరములలో పొందు వరకు గుత్తేదారు వారి స్వంత పరిరక్షణలో మామిడి తోటను రక్షించుకొనవలయును.

3. సదరు తోట నందున్న సంస్థకు సంబంధించిన పరికరములు (విద్యుత్ మోటరు, స్టార్టర్ మొదలగునవి) ప్రస్తుతము ఉన్న స్థితిలోనే సంస్థకు 5 సంవత్సరముల (చివరి సంవత్సరము దిగుబడి పొందిన) తరువాత తిరిగి ఈ సంస్థకు స్వాధీన పరచవలెయును మరియు మార్పులు, చేర్పులు చేయరాదు.

4. మామిడి తోటకు నీరుసరఫరా చేయునిమిత్తము మోటారు నిర్వహణ పనులకు గాను ఈ తుడ సంస్థ తరపున ఉదయం 8:00 గంటల నుండి సాయంత్రం 5:00 వరకు ఒక వ్యక్తిని తప్పని సరిగా నియమింపబడను.

5. ప్రకృతి వైపరీత్యము వలన పంట దిగుబడికి ఏదేని కష్ట, నష్టములు వాటిల్లినచో అందులకు ఈ తుడసంస్థ వారు ఏమాత్రము బాధ్యులు కారు. చట్టరీత్యా కూడా బాధ్యులు కారు.

6. ఈ సంస్థచే అంచనా వేసి నిర్ణయించిన పంట దిగుబడి 2023-24 సంవత్సరం నుండి 2027-2028 వ సంవత్సరం వరకు అనగా 5 (ఐదు) సంవత్సరములకు గాను ఫలసాయం అంచనా రూ.17,79, 166.00 (రూపాయలు పదిహేడు లక్షల డెబ్బై తొమ్మిది వేల నూట అరవై ఆరు మాత్రము) గా నిర్ణయింపబడి, అత్యధిక వేలం దారు పాడిన ధరలో ఐదు సంవత్సరములకు సంబంధించిన లీజు రుసుము సంవత్సరం వారిగా క్రింది విధముగా సంస్థకు చెల్లించవలయును.

అ) మొదటి సంవత్సరం 2023-24 నకు 25% ను, రెండవ సంవత్సరము 2024-25 నకు 22% ను, మూడవ సంవత్సరం 2025-26 నకు 20% ను, నాల్గవ సంవత్సరం 2026-27 నకు 20% ను మరియు ఐదవ సంవత్సరం 2027-28 నకు 13% ను చొప్పున చెల్లించవలయును.

పై నిర్ణయించిన విధముగా లీజు రుసుమును ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 5వ తేది లోగా ఆ సంవత్సరమునకు నిర్ణయించిన వార్షిక రుసుము మొత్తం చెల్లించవలయును. ఆ విధముగా చెల్లించని ఎడల తదుపరి ఫిబ్రవరి నెల ఆఖరు వరకు అపరాధ రుసుముతో చెల్లించవలయును.

పై విధముగా పైకము మరుసటి సంవత్సరము ఫిబ్రవరి నెల ఆఖరుకు కూడా చెల్లించని ఎడల వేలం లీజు ఒప్పందం‌ను రద్దు పరచి మామిడి తోటను ఈ సంస్థ వారు తిరిగి స్వాధీన పరచుకొనుటకు అధికారము కలదు.

వేలము దక్కించుకొన్న వేలము దారు మొదటి సంవత్సరము అనగా 2023-24 సంవత్సరమునకు సంబంధించిన వార్షిక లీజు రుసుమును అత్యధిక వేలము దారు పాడిన ధరలో 25% చెల్లించవలయును. మిగిత లీజు పైకమును సంవత్సరము 2024-25 నకు 22% ను, మూడవ సంవత్సరం 2025-26 నకు 20% ను, నాల్గవ సంవత్సరం 2026-27 నకు 20% ను మరియు ఐదవ సంవత్సరం 2027-28 నకు 13% ను చెల్లించవలయును. కాషన్ డిపాజిట్ 5 సంవత్సరముల తరువాత అనగా 2027-2028 సంవత్సరం న వేలము దారునకు చెల్లించబడును.

7. బహిరంగ వేలము ద్వారా పొందినవారు ఏదేని పరిస్థితులందు ఉపసంహరించుకున్న యెడల వారు చెల్లించిన పైకము సంస్థ వారు తిరిగి ఇవ్వబడదు.

8. ఏదేని కారణముల దృష్ట్యా వేలమును వాయిదా వేయుటకు గానీ, లేదా నిలుపుదల చేయుటకు గానీ ఉపాధ్యక్షుల వారికి పూర్తి అధికారము కలదు.

9. పై విషయమును గురించి ఏదేని సమాచారమును పొందుటకు హార్టికల్చరిస్ట్, తుడ వారిని కార్యాలయపు పనివేళల యందు సంప్రదించవచ్చును.

11. వేలమును దక్కించుకొన్న వారు 5 సంవత్సరముల లీజు కాలము నందు కాని లీజు పూర్తి అయిన తరువాత కానీ మామిడి తోట యొక్క భూమిపైన కాని, బోరు పైన కాని, మోటర్లపైన కాని మరియు చెట్లపైన కాని వేలము దారునకు ఎలాంటి చట్టరీత్యా హక్కు లేదు. కేవలము 5 సంవత్సరముల వార్షిక ఫలసాయము పైన మాత్రమే హక్కు కలదు.

ఉపాధ్యక్షులు
తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ,
తిరుపతి.

H.S.T

9/10/23

ఈ ప్రకటన క్రింది ప్రదేశములలో నోటీసు బోర్డులలో ప్రకటించడమైనది.

1. తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ కార్యాలయము, తిరుపతి.
2. వ్యవసాయ మార్కెట్ యార్డు, తిరుపతి.
3.రెవిన్యూ డివిజనల్ అధికారి వారి కార్యాలయము, తిరుపతి.
4.కమీషనర్ అధికారి వారి కార్యాలయము, తిరుపతి మున్సిఫల్ కార్పోరేషన్, తిరుపతి.
5.మండల రెవిన్యూ అధికారి (రూరల్) వారి కార్యాలయము, తిరుపతి.
6. మండల రెవిన్యూ అధికారి (అర్బన్) వారి కార్యాలయము, తిరుపతి.
7.మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయము, తిరుపతి.
8.గ్రామ పంచాయితి కార్యాలయము, మంగళం, తిరుపతి అర్బన్ మండలం.